ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212· 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 197

విజయవాడ, జనవరి 19, 1974 శనివారం

4 పేజీలు
18 పైసలు

123293

దేశంలో పిల్లల స్థితిగతులు

న్యూఢిల్లీ, జనవరి 18— దేశంలోని పిల్లలు, ఇరవై మూడుయేళ్ళలోపు యువకులలో దాదాపు నాలుగింట ఒకవంతుమంది మెరుగుపడిన జిల్లాలలోనే నివసిస్తున్నట్లు ప్రణాళిక శిక్షణమండలి వద్ద జరిగిన పరిశీలనలో వెల్లడైంది. ఇరవై నాలుగు సంవత్సరాల వయస్సుకలిగి దేశంలోనున్న మొత్తం 320 లక్షల జనాభాలో ఇంచుమించు 780 లక్షల మంది అభివృద్ధి నోచుకోనిజిల్లాలలోనే నివసిస్తున్నారు. ఇందులో ఆరేళ్ళలోపు వయస్సుగల పిల్లలు 250 లక్షల మందిదాకా వున్నారు. దేశంలో మొత్తం 80 మెరుగుపడిన జిల్లాలు వున్నాయి.

సముద్రాలు పొంగే సూచన

న్యూఢిల్లీ, జనవరి 18— చంద్ర, సూర్యగోళాల గమన మార్గాలలో సంభవించిన కొన్ని పరిణామాల ఫలితంగా 1974, 1975 సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా సముద్రాలు అత్యంత అసాధారణమైన స్థితిలో సంభవించగల అవకాశాలు కనిపిస్తున్నట్లు అమెరికా జాతీయ సముద్ర పరిశోధన సంస్థ తెలియజేసింది. 1974 లో 74 నాళ్లు, 1975 లో 77 నాళ్ల సముద్రాలు పొంగి గిలవని అభిప్రాయపడుతున్నట్లు ఈ సంస్థ సూచించింది. ఈ ఏడాదిలో ఫిబ్రవరి 7, జూలై 10, ఆగస్టు 17 వ తేదీలలో ఇట్టి విపరీత పరిణామాలు సంభవించవచ్చునట.

అయిదవ ప్రణాళికలో రాష్ట్రానికి కేంద్రం విశేష సహాయం

రాష్ట్ర ఉభయ శాసనసభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18— రాష్ట్రం నలుమూలల నష్టపోయింది. పట్నాత్ర పథకం ఎంతగా ప్రయోజనాలను ప్రజలకు పంచింది. పథకం అమలుకు ప్రజల మద్దతు పొందేందుకు కృషి జరపవలసిందిగా కాంగ్రెస్ వాదులకు రాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఎన్నికల్నిర్మాణం అనంతరం నేడు ప్రప్రథమంగా జరిగిన సమావేశంలో, గతాన్నిపన్నరేంచి, కాంగ్రెస్ సంస్థ బలపడడానికి కూడినమూలాధారం, ఆదిర్భావానికి సమీక్ష కృషి జరపవలసిందిగా ప్రజలకు కమిటీ విజ్ఞప్తి చేసింది.

కమిటీ చేసిన ఈ తీర్మానాలను ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ కొటయ్య పత్రికలకు విడుదల చేసారు. తమ సమస్యల పరిష్కారానికి హింసాధోరణిని వదలి, శాంతియుతము, ప్రజాస్వామ్యయుతమయిన మార్గాలను అవలంబించవలసిందిగా సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా యువకులకు, కార్మికులకు కమిటీ విజ్ఞప్తి చేసినట్టు వివరించారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడానికి యువకులలోను, శ్రామిక జనంలోను ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం, ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులను అవలంబించేవే మితవాద, మితవాద-వామపక్షాలు, తీవ్ర అతివాదులు, నిరాశచెందిన ఇతర శక్తులపట్ల అప్రమత్తతతో వుండాలని కమిటీ ప్రజలను హెచ్చరించింది.

భూ సంస్కరణలు

ఏట్టి నష్టం లేకుండా భూసంస్కరణల చట్టాన్ని అమలుపరచవలసిందిగా కమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

నామ్యవాద వ్యవస్థ రూపొందడానికి పార్టీ ప్రజలలోనున్నదిగా పనిచేయడం అవసరమన్న విషయం గమనించి, అన్ని స్థాయిలలోను సభ్యులను చేర్చించే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కమిటీ కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేసింది.

చైతన్యవంతమైన ఎదిరివాదన సాగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కమిటీ అభినందిస్తూ, తనకు ప్రభుత్వం మేలుచేస్తుందనే విశ్వాసం ప్రజలలో కలిగిందని అభిప్రాయం వెలిబుచ్చింది. అక్రమ బిల్డర్లు, కల్తీదారులు, బ్లాక్ మార్కెటీర్లపై ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు ప్రభుత్వాన్ని కమిటీ అభినందిస్తూ విశ్వాసపరు వస్తువుల పెరుగుదలను అరికట్టడానికి దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

కమిటీ సమావేశానికి అధ్యక్షులు శ్రీ వీర మాదనేని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. 46 మందిలోను 42 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. హాజరుకాని సభ్యులు: శ్రీవి వి. రాజు, శ్రీ ఎం. ఆర్. కృష్ణ, శ్రీ పెండేకంటివెంకటసుబ్బయ్య, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు సమావేశానికి హాజరయ్యారు కాని పెదనికదపనట్టు తెలిసింది. కేంద్ర మంత్రులు శ్రీ కె. రఘురామయ్య, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి పరిషత్తులో పాల్గొన్నారు.

జిలా కాంగ్రెసు కమిటీల ఏర్పాటు అధికారం

వివిధ జిల్లాల అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీలు, నగర కాంగ్రెసు కమిటీలు, పట్టణ, బ్లాక్ కాంగ్రెసు కమిటీల నిర్మాణానికి సి. సి. సి. అధ్యక్షులకి, ముఖ్యమంత్రికి అధికారమిస్తూ సమావేశం తీర్మానించింది.

కమిటీ ఆమోదించిన మరొక తీర్మానంలో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, లంబాడీలను ఆంధ్ర, రాయలసీమలోని సుగాలీలతో సమంగా షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ మేరకు ఒక తీర్మానాన్ని కాపీసభ్యుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టినట్టు తెలిసింది. తమను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చవలసిందిగా బాల కాలంగా ఎదురు, లంబాడీ యువకులు ఆందోళన చేస్తున్నారు.

ఓటులకు ఇబ్బందులు తొలగేందుకు వీలుగా నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలలో సాగునీటిమడులను ఎత్తి స్థిరీకరించాలని కమిటీ కోరింది.

శ్రీ శుక్రవర్తుల రామగోపాలాచారి, ప్రముఖ కాంగ్రెసు వాదులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, జె. వి. నరసింగరావు, ఎర్రం సత్యనారాయణ, గోవిందయ్య, కోశాధికారి తుంగిశెట్టి రెడ్డి సహా కృతమైన ఒకతీర్మాన సంవత్సరాలలో మరణించిన కాంగ్రెసు వాదులకు సంతాపం తెలియజేస్తూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

పన్నుల హెచ్చింపుద్వారా అదనపు వనరుల సమీకరణ అవసరమని సూచన

షట్పూత్ర పథకం అమలుకు పెక్కు చర్యలు గైకొన్నట్టు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18— మౌలిక వివాదం పరిష్కారానికి ఉద్దేశించిన షట్పూత్ర పథకం అమలుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ప్రారంభించిందని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నేడు రాష్ట్ర ఉభయ శాసనసభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. రాష్ట్ర ప్రతిష్ఠకు భంగం కలిగించిన ఆందోళనల మూలకారణాలను పరిష్కరించడానికి చేసిన సాహస చర్యగా ఆ పథకాన్ని ఆయన వర్ణించారు.

సమీప రెండు సంవత్సరాల తర్వాత ఈ రోజు రాష్ట్ర శాసన సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ అత్యంత కీలకమైన అయిదవ ప్రణాళికను అమలుపరచేందుకు వ్యయపరంగా ప్రత్యేక శ్రద్ధ, అదనపువనరుల సమీకరణకు గట్టి కృషి అవసరమౌతాయని, ఇందుకు గాను పట్టణ, గ్రామీణ రంగాలలో ప్రభుత్వం పట్టంచే పన్నులను హెచ్చించడానికి పలు చర్యలు తీసుకోవలసి వుంటుందని హెచ్చరించారు.

రాష్ట్రంలో గత 16 నెలలుగా జరిగిన సంఘటనలను స్థూలంగా ప్రస్తావించి రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను వివరించారు.

రాష్ట్ర సమగ్ర పరిశీలించడానికి పూర్వం నేలకొన్న పట్నాత్ర పథకానికి రాష్ట్రంలోను వెలువలకూడా ప్రజల విస్తృత ఆమోదం లభించిందని. ఇందులో కొన్ని అంశాలను అమలుపరచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణబిల్లు త్వరలో శాసనసభలవారి ధృవీకరణకు రానున్నదని గవర్నరు తెలియజేశారు.

అదేవిధంగా భూగరిష్ఠ పరిమితి శాసనములో కొన్ని సవరణలను చేయడానికి సంకల్పించిన బిల్లు కూడా త్వరలోనే ప్రవేశపెట్టబడగలదని, ఈశాసనాన్ని కట్టుదిట్టంగా అమలు పరచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీఇచ్చారు.

సరిగా ఏడి నిమిషాలపట్టిన తమ ప్రసంగాన్ని ముగించేముందు గవర్నర్ రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితి సంగ్రహంగా వివరిస్తూ, ఇటీవలి నెలలో మామూలు పరిస్థితులు నెలకొని వున్నప్పటికీ, కొన్నిచోట్ల సమస్యలెత్తు, తీవ్రవాదులు కొన్ని చర్యలకు పాల్పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయని అన్నారు. అట్టి చర్యలను అరికట్టేందుకు నిరంతరం అప్రమత్తంగా వుండవలసిన అవసరం వుందని ఆయన హెచ్చరించారు. ఇంతేకాక, అత్యవసర వస్తువుల కొరత, ధరల పెరుగుదల ప్రజలలో అశాంతి ప్రబలడానికి బలవత్తర కారణాలు కాగలవని కూడ ఆయన గుర్తుచేశారు.

అయితే, ఈ సందర్భంలో అత్యవసర వస్తువుల సరఫరాను మెరుగుపరచి, ఎంపికి ఇబ్బందులు తొలగించేందుకు గాను ప్రభుత్వం ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు రూపొందిస్తూనే వుందని గవర్నర్ చెప్పారు. అంతే కాకుండా అక్రమ నిల్వలు, అధిక లాభార్జనకు, కల్తీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు గైకొనడంలో ప్రభుత్వం ఎమ్మార్వం వెనుకాడబోదనికూడా ఆయన హామీ ఇచ్చారు.

పూర్తి పాఠం

"గౌరవనీయ అధ్యక్ష, సభాపతి, శాసన మండలి సభ్యులారా!

మిమ్మల్ను ఉద్దేశించి ప్రసంగించి దాదాపు రెండు సంవత్సరాలైంది. ఈ మధ్యకాలంలో రాష్ట్రం సుమారు పద కొండు మాసాలపాటు రాష్ట్రపతి పాలన క్రింద వున్నది. రాష్ట్రపాలన కిందటి మాసమే రద్దయి శ్రీ జె. వెంగళరావు నాయకత్వాన నూతన మంత్రి మండలి పదవీ స్వీకారం చేసింది. ప్రజాపాలన పునరుద్ధరణ అయిన పిదప జరుగుతున్న శాసన మండలి ప్రథమ సమావేశానికి ఎంతో ఆనందముతో మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను.

1972 వ సంవత్సరం చివరి మాసాలలో రాష్ట్ర పలు మండలి పలు ప్రాంతాలలో జరిగిన విస్తృత ఆందోళన కారణంగా 1973 జనవరిలో ఎన్నికయ్యిన రాష్ట్రపతిపాలన విధింపవలసి వచ్చింది గౌరవనీయ సభ్యులకు విదితమే.

శాంతి భద్రతలను పునరుద్ధరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవడం అవసరమైంది. దాగా ఆశాంతికి గల మూల కారణాలను సమీక్షించి రాజకీయ విధానాలద్వారా లొంగించడంకూడా అవసరమే. రాష్ట్ర స్థాయిలోను, కేంద్రస్థాయిలోను నాయకులు ప్రదర్శించిన పొరపాటు, వివేకం పరిణతిగాను, ప్రజల పదవగాహన పై మూలంగా రాష్ట్ర బలత్వం, సమగ్రతలను పరిరక్షించుకుంటూనే. ఎక్కడ పున్నప్పటికీ రాష్ట్ర ప్రజలందరి ప్రయోజనాలను కాపాడగల ఒక పరిష్కారాన్ని కనుగొనగలగడం మన దహం.

పట్నాత్ర విషయానికి రాష్ట్రంలోను, వెలుపల కూడా ప్రజల విస్తృత ఆమోదం లభించింది. ఈ పథకపు అంశాల్ని గౌరవనీయ సభ్యులకు అవగతమే. వాటి దీనిని కూలంకషంగా చర్చించే అవకాశం కలుగలేదు. స్థూలంగా చెప్పాలంటే గత కొంచెపు సంవత్సరాలలో రాష్ట్ర ప్రతిష్ఠకు భంగం కలిగించిన ఆందోళనల మూలకారణాలను పరిష్కరించడానికి తలపెట్టిన సాహస ప్రయత్నమే ఈ పథకం. ఈ పట్నాత్ర పథకాన్ని అమలుపరచడానికి మన ప్రభుత్వము అప్పటికే చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. రాష్ట్ర ప్రణాళికా మండలి ఒకటి నెలకొల్పబడింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ప్రణాళిక, అభివృద్ధి సంఘాలు కూడా మూడు ఏర్పాటు అయ్యాయి. వెనకబడిన ప్రాంతాల త్వరితగతి అభివృద్ధికి అవసరమైన చర్యలను రూపొందించడం, రాష్ట్ర ప్రణాళికా మండలి, ప్రణాళికాభివృద్ధి సంఘాల కర్తవ్యాలలో ఒకటి. ఇందుకు సరాలకు ఒక పట్టణ అభివృద్ధిసంస్థను నెలకొల్పాలని సంకల్పించడం జరిగింది. ఇందుకోసం త్వరలోనే ఒక బిల్లు ప్రవేశపెట్టబడుతుంది పట్నాత్రపథకంలో నికొన్ని అంశాలను అమలుపరచడానికి రాజ్యాంగపరమైన అధికారం ఇచ్చే రాజ్యాంగపు (32 వ సవరణ) బిల్లును పార్లమెంటు ఇదివరకే ఆమోదించింది. త్వరలో ఈ బిల్లు రాష్ట్ర శాసనమండలివారి ధ్రువీకరణకు రానున్నది.

రాష్ట్ర అయిదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను ప్రభుత్వం తయారుచేసిన విషయం గౌరవనీయ సభ్యులు ఎరిగినదే. ఈ ప్రతిపాదనలను రూపొందించేటప్పుడు, ఇటీవలి సంవత్సరాలలో ఆరికమాండ్యం పెల్ల మరింత పెరిగిన పేమకలిగిన తత్కారణంగా ప్రణాళిక పెట్టుబడిని అరికంచేయవలసిన అగత్యాన్ని దృష్టిలో వుంచుకోవడం జరిగింది. మన ముసాయిదా ప్రతిపాదనలను గురించి ప్రణాళికా సంఘముతో చర్చించడం జరిగింది అయితే అనవసరమైన అధికార సంఘంవారి విపరీతపు పరిణామం పరిణామాలకు దృష్ట్యా వాటికి తుది

(మిగతా 3వ పేజీలో)

షట్పూత్ర పథకం వివరణకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు

కాంగ్రెసువాదులకు పి.సి.సి. సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 18— రాష్ట్రం నలుమూలల నష్టపోయింది. పట్నాత్ర పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించి, పథకం అమలుకు ప్రజల మద్దతు పొందేందుకు కృషి జరపవలసిందిగా కాంగ్రెస్ వాదులకు రాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఎన్నికల్నిర్మాణం అనంతరం నేడు ప్రప్రథమంగా జరిగిన సమావేశంలో, గతాన్నిపన్నరేంచి, కాంగ్రెస్ సంస్థ బలపడడానికి కూడినమూలాధారం, ఆదిర్భావానికి సమీక్ష కృషి జరపవలసిందిగా ప్రజలకు కమిటీ విజ్ఞప్తి చేసింది.

కమిటీ చేసిన ఈ తీర్మానాలను ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ కొటయ్య పత్రికలకు విడుదల చేసారు. తమ సమస్యల పరిష్కారానికి హింసాధోరణిని వదలి, శాంతియుతము, ప్రజాస్వామ్యయుతమయిన మార్గాలను అవలంబించవలసిందిగా సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా యువకులకు, కార్మికులకు కమిటీ విజ్ఞప్తి చేసినట్టు వివరించారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడానికి యువకులలోను, శ్రామిక జనంలోను ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం, ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులను అవలంబించేవే మితవాద, మితవాద-వామపక్షాలు, తీవ్ర అతివాదులు, నిరాశచెందిన ఇతర శక్తులపట్ల అప్రమత్తతతో వుండాలని కమిటీ ప్రజలను హెచ్చరించింది.

భూ సంస్కరణలు

ఏట్టి నష్టం లేకుండా భూసంస్కరణల చట్టాన్ని అమలుపరచవలసిందిగా కమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

నామ్యవాద వ్యవస్థ రూపొందడానికి పార్టీ ప్రజలలోనున్నదిగా పనిచేయడం అవసరమన్న విషయం గమనించి, అన్ని స్థాయిలలోను సభ్యులను చేర్చించే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కమిటీ కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేసింది.

చైతన్యవంతమైన ఎదిరివాదన సాగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కమిటీ అభినందిస్తూ, తనకు ప్రభుత్వం మేలుచేస్తుందనే విశ్వాసం ప్రజలలో కలిగిందని అభిప్రాయం వెలిబుచ్చింది. అక్రమ బిల్డర్లు, కల్తీదారులు, బ్లాక్ మార్కెటీర్లపై ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు ప్రభుత్వాన్ని కమిటీ అభినందిస్తూ విశ్వాసపరు వస్తువుల పెరుగుదలను అరికట్టడానికి దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

కమిటీ సమావేశానికి అధ్యక్షులు శ్రీ వీర మాదనేని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. 46 మందిలోను 42 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. హాజరుకాని సభ్యులు: శ్రీవి వి. రాజు, శ్రీ ఎం. ఆర్. కృష్ణ, శ్రీ పెండేకంటివెంకటసుబ్బయ్య, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు సమావేశానికి హాజరయ్యారు కాని పెదనికదపనట్టు తెలిసింది. కేంద్ర మంత్రులు శ్రీ కె. రఘురామయ్య, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి పరిషత్తులో పాల్గొన్నారు.

జిలా కాంగ్రెసు కమిటీల ఏర్పాటు అధికారం

వివిధ జిల్లాల అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీలు, నగర కాంగ్రెసు కమిటీలు, పట్టణ, బ్లాక్ కాంగ్రెసు కమిటీల నిర్మాణానికి సి. సి. సి. అధ్యక్షులకి, ముఖ్యమంత్రికి అధికారమిస్తూ సమావేశం తీర్మానించింది.

కమిటీ ఆమోదించిన మరొక తీర్మానంలో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, లంబాడీలను ఆంధ్ర, రాయలసీమలోని సుగాలీలతో సమంగా షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ మేరకు ఒక తీర్మానాన్ని కాపీసభ్యుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టినట్టు తెలిసింది. తమను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చవలసిందిగా బాల కాలంగా ఎదురు, లంబాడీ యువకులు ఆందోళన చేస్తున్నారు.

ఓటులకు ఇబ్బందులు తొలగేందుకు వీలుగా నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలలో సాగునీటిమడులను ఎత్తి స్థిరీకరించాలని కమిటీ కోరింది.

శ్రీ శుక్రవర్తుల రామగోపాలాచారి, ప్రముఖ కాంగ్రెసు వాదులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, జె. వి. నరసింగరావు, ఎర్రం సత్యనారాయణ, గోవిందయ్య, కోశాధికారి తుంగిశెట్టి రెడ్డి సహా కృతమైన ఒకతీర్మాన సంవత్సరాలలో మరణించిన కాంగ్రెసు వాదులకు సంతాపం తెలియజేస్తూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

అసెంబ్లీ నుంచి కొద్ది మంది ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17— రాష్ట్ర లెజిస్లేచర్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో నేడు గవర్నరు ప్రసంగానికి అర్థం కలుగజేయడానికి వివరయత్నం చేసిన తరువాత కొద్దిమంది ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

కొలత గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ పరిగా 10-15 గంటలకు సమావేశం ఏర్పాటుచేసిన అసెంబ్లీహాలులోకి అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి, కౌన్సిల్ చైర్మన్ శ్రీ కొండ రామస్వామి, ఆయన సైనిక కార్యదర్శితో కలసి ప్రవేశించారు. "జై తెలంగాణా", "జై ఆంధ్ర" అని కొద్దిమంది ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.

పడికమీద గవర్నర్ తన స్థానంలో కూర్చొనకముందే రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయ్ "జై తెలంగాణా" అని నినాదం చేశారు. తరువాత మరి ఇద్దరు సభ్యులు అదే విధంగా నినాదాలు చేశారు. "జై ఆంధ్ర", "మేము రాష్ట్ర విభజన కోరుతున్నాం" అని ఒక్కరుమాత్రం నినాదం చేశారు.

ఇంగ్లీషులో తమ ఏడు పేజీల ప్రసంగాన్ని గవర్నరు చదవడం ప్రారంభించగానే, తెలుగులో చదవాలని శ్రీమతి ఈశ్వరీబాయ్ కోరారు. కాని, తాను చెప్పినదేమిటో గవర్నరు అర్థంచేసుకోలేదని వెంటనే తెలుసుకుని, "తెలుగు మే దాక్టర్" అని హిందీలో శ్రీమతి ఈశ్వరీబాయ్ చెప్పారు.

సభ్యురాలి వింతచర్య

ఆపిస్తే ఏడు అత్యంచేసి గవర్నరు ఇంగ్లీషులో తన ప్రసంగాన్ని కొనసాగించారు. గవర్నరు పట్నాత్ర పథకాన్ని ప్రస్తావించి, రాష్ట్రం లోపల, వెలుపల దానికి విస్తృత ఆమోదం లభించిందని చెప్పినప్పుడు, ఆ పేరంగా లేదని శ్రీమతి ఈశ్వరీబాయ్ అన్నారు. తరువాత ఆమె పట్నాత్ర పథకం కాపీకి విప్పంటించారు. వెంటనే అసెంబ్లీ జవాబు అమాంతం అర్చివేశారు.

ఈ దశలో జనసంఘ్ పార్టీ నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఆ పథకం ప్రజల ఆమోదం పొందలేదని ఆమెకు సద్దతుగా చెప్పారు. తర్వాత శ్రీమతి ఈశ్వరీబాయ్ వరిసుంచి వాకౌట్ చేశారు.

పిరసనలను లెక్కచేయకుండా గవర్నరు తన ప్రసంగాన్ని చదవడం కొనసాగిస్తుండగా, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ పి. వి. కె. రావు లేచి, ప్రత్యేక కాంగ్రెస్ ఆందోళన సందర్భంలో ప్రాణాలు కోల్పోయిన 400 మంది యువకుల కుటుంబాలకు గవర్నర్ సానుభూతి తెలియజేయకపోవడం పట్ల విచారమని అన్నారు. అందుకు పిరసనగా ఆయన సభనుంచి వెళ్ళిపోయారు.

మరుగుదు జనసంఘ్ సభ్యులు యజ్ఞనారాయణ, సూర్యప్రకాశరెడ్డి, వి. రామారావు కూడా "మేము రాష్ట్ర విభజన కోరుతున్నాం" అంటూ నేలపడగా నినాదాలుచేస్తూ సభ నుంచి వెళ్ళిపోయారు.

కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ తంగిరాల యాదవ్ ప్రసంగించారు. ఈ జాబితాను లక్నోలో కూడా నేడు విడుదలచేశారు.

(మిగతా 2వ పేజీలో)

యు. పి. అసెంబ్లీ ఎన్నికలు

100 మంది ఎం.ఎల్.ఎ.లకు కాంగ్రెసు టిక్కెట్ల నిరాకరణ

కేంద్ర ఎన్నికల సంఘంచే 389 మంది అభ్యర్థుల జాబితా విడుదల

న్యూఢిల్లీ, జనవరి 18— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది.

ఈ జాబితాలోని వందమంది కాంగ్రెస్ శాసన సభ్యులకు తిరిగి టిక్కెట్టు లభించలేదు.

కమ్యూనిస్టు పార్టీతో కుదుర్చుకున్న ఎన్నికల సర్దుబాటు ప్రకారం 22 స్థానాలను ఆపార్టీకి విడిచిపెట్టింది.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 425 మంది సభ్యులు వుండగా కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం నేడు 389 స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించింది. మిగతా 14 స్థానాలను ప్రధానిలోను. కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ సంప్రతించి అభ్యర్థులను నిర్ణయించడానికి ముఖ్యమంత్రి శ్రీ హేమవతీనందన్ బహుగుణకు అధికార మిచ్చారు.

389 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ తంగిరాల యాదవ్ ప్రకటించారు. ఈ జాబితాను లక్నోలో కూడా నేడు విడుదలచేశారు.

సూయెజ్ రంగంలో సేనల ఉపసంహరణ

ఒడంబడికపై ఇజ్రాయెల్, ఈజిప్టు సంతకాలు

యెరూషలేం, జనవరి 18— సూయెజ్ కాల్వ రంగంలో సేనల ఉపసంహరణకు అమెరికా సహకారంతో కుదుర్చుకున్న ఒడంబడికపై ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ నేడు సంతకం చేశారు. ఇజ్రాయెల్, ఈజిప్టుల మధ్య శాంతి శకారంభానికి ఇది నాంది అని ఆమె వర్ణించారు.

ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ కూడా కయిరోలో ఈ ఒడంబడిక ప్రతిపాదన సంతకం చేసినట్టు ఇక్కడి అధికార్లకు తెలియజేశారు.

ఈ ఒడంబడికపై ఇజ్రాయెల్ ప్రధాని సంతకం చేసిన తర్వాత అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ కయిరో బయలు దేరి వెళ్ళారు.

సమగ్రమైన శాంతి ఒడంబడిక జరిగే వరకు ఇప్పటి ఒప్పందం అమలులో వుండగలదని డాక్టర్ కిసింజర్ అన్నారు.

ఇజ్రాయెల్, ఈజిప్టు లేదా మరొక అరబ్ రాజ్యం ఏదైనా సంతకాలు చేసిన శాంతి ఒడంబడికలలో ఇదే మొట్టమొదటిది.

ఈజిప్టు ఉపప్రధాని వ్యాఖ్య

అస్వాన్, జనవరి 18— ఈజిప్టు-ఇజ్రాయెల్ ఒడంబడికపై నిన్న ఈజిప్టు ఉపప్రధాని శ్రీ అబ్దుల్‌కాదర్ హాతెమ్ వ్యాఖ్య విస్తూ అది పైనికి ఒడంబడిక పత్రమేనని, దాక్షిణీయ విషయాలలో దానికి ప్రమేయం లేదని చెప్పారన్నారు.

ఈ ఒడంబడిక బహుళ్యాన్ని సమకూర్చేందుకు ఉద్దేశించినదని, ఇజ్రాయెల్ సేనలను అక్టోబరు 22వ తేదీనాటి కాల్పుల విరమణ రేఖకు ఉపసంహరించుకోవాలని అతిక్రమణం కోరుతున్నదని ఆయన చెప్పారు.

వివరాలు చెప్పవలసిందని కోరగా ఒడంబడికను ముందుగా పరిశీలించి చూడాలని ఆయన బదులు చెప్పారు.

ఏమైనప్పటికి ఈ ఒడంబడిక ఈజిప్టుకు ఒక విజయమని శ్రీ హాతెమ్ అభివర్ణించారు.

సిరియాలోని కొత్త పరిణామాల గురించి తాము పంచ్రతింపులు జరుపుకున్నామని ఆయన అన్నారు.

ఈ ఒడంబడిక సమగ్రమైన పరిష్కారంలో అంతర్భాగమేనని తాను అభిప్రాయపడుతున్నట్టు శ్రీ హాతెమ్ చెప్పారు.

ప్రెసిడెంట్ నిక్సన్ వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 18— సూయెజ్ కాల్వ వెంబడి ఈజిప్టు, ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణకు వీలుగా బయల్దుకున్న ఒడంబడిక క్రింద అక్టోబర్‌లో అణ్యుద్ధం ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సమాయత్తం కావిస్తూ తాను తీసికొన్న నిర్ణయం సముచితమని సూచిస్తున్నట్టు వ్యాఖ్యానించారు.

ఈ ఒడంబడిక గురించి ప్రకటన జరిగిన వెంటనే శ్రీ నిక్సన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వాషింగ్టన్, మాస్కోల మధ్య సంపూర్ణ ప్రమాదానికి అవకాశాలున్న పశ్చిమాసియా వంటి ప్రాంతం మరొకటి లేదని హెచ్చరించారు.

సంపూర్ణ మండలంలో ప్రమాదభరితంగా సోవియెట్ యూనియన్ జోక్యంచేసికొనడాన్ని నివారించడానికి అణ్యాయుధాలు సమాయత్తమై వుండడం అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

జినీవా చర్చల పునఃప్రారంభానికి అవకాశాలు

న్యూయార్క్, జనవరి 18— అమెరికా

(మిగతా 2వ పేజీలో)

కదిరి వద్ద లారీ, కారు ఢీ

అర్గురు మరణం

హైదరాబాద్, జనవరి 18— అనంతపురం జిల్లా, కదిరి సమీపంలో జనవరి 13వ తేదీన ఒక లారీ, కారు ఢీకొనిన పరిణామంగా ఆరుగురు మరణించినట్టు ఇక్కడికి అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

వీరికి అయిదుగురు అక్కడికక్కడే మరణించారు. ఒకరు ఆస్పత్రిలో చేర్చిన రెండవరోజ

1974 జనవరి 19 శనివారం	1974 జనవరి 20 ఆదివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ ఏకాదశి: ఉ॥ 7.45 అనూరాధ: ఉ॥ 7.05 వర్జ్యం: మ॥ 1.03 నుంచి 2.33 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ ద్వాదశి: ఉ॥ 9.19 జ్యేష్ఠ: ఉ॥ 8.07 వర్జ్యం: సా॥ 5.55 నుంచి 7.41 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఆహార సంక్షోభం

ఆహార ధాన్యాల కొరతను పురస్కరించుకొని గుజరాత్‌లో అల్లర్లు ప్రారంభమై వారం రోజులు దాటింది. అయినా. ఇప్పటికి కూడా అల్లర్లు కొనసాగుతూనే వున్నాయి. ఆ రాష్ట్రంలో ఆహారం కొరత నిజంగానే తీవ్రరూపం ధరించినట్లు చెప్పడానికి ఇంత కంటె నిదర్శనం అక్కరలేదు.

అహమ్మదాబాదు, బరోడా మొదలైన పెద్ద పట్టణాలలో ప్రారంభమైన అల్లర్లు ఇప్పుడు పెద్ద చిన్న పట్టణాలకుకూడా వ్యాపించాయి. బుధ, గురువారాలలో కొన్ని చోట్ల ప్రభుత్వపు ధాన్యం గోదాన్లను దోచుకొనడానికి అల్లరి మూకలు ప్రయత్నించడం, వారిపై పోలీసులు తుపాకులు ప్రేల్చవలసి రావడంకూడా జరిగింది.

గుజరాత్‌లోవలె ఆహారంకొరత సమస్య దౌర్జన్యపర్వల రూపంలో వ్యక్తం కాక పోయినా, మహారాష్ట్రపంటి మరికొన్ని రాష్ట్రాలలోకూడా అది విషమంగానే వున్నది. కేరళ ముఖ్యమంత్రి, ఆహారశాఖ మంత్రి చేస్తున్న ప్రకటనలనుబట్టి చూస్తే, ఆ రాష్ట్రం మరొక గుజరాత్‌గా పరిణమించవచ్చునన్న భయాందోళనలు కలగక మానవు.

వారి ప్రకటనల ప్రకారం ఆరు బొన్సుల చొప్పున రేషనింగ్‌సు నిర్వహించడానికి గాను నెలకు 85 వేల టన్నుల చొప్పున ధాన్యాలను సరఫరా చేయగలమని సవంబరులో వాగ్దానం చేసిన కేంద్రప్రభుత్వం డిసెంబరు, జనవరి నెలలలో 65 వేల టన్నుల చొప్పున మాత్రమే సప్లయి చేసిందట. ఇది ఎంతైనా ప్రమాదకర పరిణామాలకు దారి తీయవచ్చునని కేరళ ఆహారశాఖ మంత్రి హెచ్చరిస్తున్నారు. పోనీ, నిల్వలు కొరవడినవేమో అనుకుంటే, ఫుడ్ కార్పొరేషన్ గోదాన్లలో పుష్కలంగా నిల్వలు మూలుగుతున్నవని, వాటిని విడుదల చేయక పోవడం శోచనీయమని ఆయన విమర్శిస్తున్నారు. ఇదివరకు కొన్ని నెలలలోనే తమ రాష్ట్రం కొరతను ఎదుర్కొనేదని, ఇప్పుడు అన్ని నెలలు గడ్డుగానే గడుస్తున్నవని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ చెబుతున్నారు.

కాగా, ప్రస్తుతం అల్లర్లు జరుగుతున్న గుజరాత్ పరిస్థితి మరింతవిషమంగా వుండివుండాలి. చౌకదుకాణాలద్వారా అమ్మకానికి నెలకు 105 వేల టన్నులు కావలసి వుండగా, 36 వేల టన్నులను మాత్రమే కేంద్రం సరఫరా చేస్తున్నదట. అయినప్పుడు ప్రతిపక్షాల ప్రేరేపణ వున్నా, లేకపోయినా ప్రజలలో దౌర్జన్య ప్రవృత్తి ప్రబలడంలో ఆశ్చర్యం లేదు.

ఈ విషమ పరిస్థితి ఎందువల్ల ఏర్పడినట్లు? గత సంవత్సరంలో, పోనీ, దుర్భిక్షం కారణంగా నిజంగానె ఆహారం కొరత ఏర్పడిన దనుకోవచ్చు. కాని, ఈ ఖరీఫ్ కాలంలో ఆహారధాన్యాలు పుష్కలంగా పండినట్లు ప్రభుత్వమే చెబుతున్నదిగదా! పైగా, సోవియెట్ యూనియన్ ఇరవైలక్షల టన్నుల మేరకు గోధుమను సకాలంలో సహాయంగా సంపించడానికి ముందుకు వచ్చింది. అయినా, ఎందువల్ల కొరత ఏర్పడుతున్నది?

ఆహార ధాన్యాల ఉత్పత్తి సంతృప్తికరంగా జరిగినంతమాత్రాన చాలదు. పేద వర్గాలకు చౌకగా ఆహారధాన్యాలను సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం తనపై వేసుకొన్నది. ఈ బాధ్యతను నిర్వహించడానికి విరివిగా ధాన్యాలను సేకరించాలి, నిల్వ చేయాలి. మిగుల రాష్ట్రాలనుంచి తరుగు రాష్ట్రాలకు, కొరత తీవ్రంగావున్న ప్రాంతాలకు సకాలంలో, సత్వరంగా ధాన్యాలను తరలించాలి.

ఏమైనా, సేకరణ, నిల్వలు, సరఫరా, పంపిణీ యంత్రాంగంలో ఏదో లోపాలున్నట్లే భావించవలసి వస్తున్నది. దిగుమతులలో మరి నిమిత్తం లేనంతగా ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడం గొప్ప విశేషమే. కాని, వాటిని సక్రమంగా పంపిణీ చేయలేనప్పుడు అందులో సంతోషపడదగినదేమీ వుండబోదు.

మెరైన్ ఇంజనీరింగ్, నౌకా నిర్మాణంలో డిగ్రీ కోర్సులు

ఆంధ్రయూనివర్సిటీ సిండికేటు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 17— నౌకా నిర్మాణం, మెరైన్ ఇంజనీరింగ్‌లలో సమగ్రమైన డిగ్రీ కోర్సులను ప్రారంభించడానికి ఆంధ్ర యూనివర్సిటీ సిండికేటు నేడిక్కడ సమావేశమై నిర్ణయించింది. ఇందునిమిత్తం తమ పరిశీలన కూడా చేయించి వీటిని తమ సిలబస్‌ను ఎన్నుకోవడానికి కమిటీలను ఎన్నుకోవాలని నిర్ణయించింది.

సాయిల్ మెకానిక్స్, హెడ్ ఇంజనీరింగ్, స్ట్రక్చరల్ మెంట్ ఇంజనీరింగ్‌లలో పార్ట్‌టైమ్ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించడానికి కూడా నిర్ణయించారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్. జుల్లయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రిజిస్ట్రారు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి పై విషయాలను తెలియజేస్తూ వచ్చే విద్యా సంవత్సరంనుంచి అర్బనిజంలో డిగ్రీ కోర్సులను ప్రారంభించడం జరుగగలదన్న ఆశాభావం వెల్లడించారు.

ఏ. సి. కాలేజీలో అధ్యయన కేంద్రం ప్రారంభం

ఇక్కడి ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో అధ్యయన కేంద్రానికి ప్రారంభోత్సవం జేస్తూ ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్. జుల్లయ్య. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రారంభించిన ఈ అధ్యయన కేంద్రం ప్రయోజనాలను విద్యార్థులు పరిగ్రహించాలని కోరారు.

ఏ. సి. కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. బకాక్ అధ్యక్షత వహించారు. శ్రీ పి ఎస్. థామయ్యాలు వందన సమర్పణ చేశారు

నాగిరెడ్డి, సన్యాల్ గ్రూపుల మధ్య సామరస్యం

విశాఖపట్నం, జనవరి 18 — శ్రీ తరిమెల నాగిరెడ్డి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ విప్లవ కమ్యూనిస్టుపార్టీకి, శ్రీ కానూ సన్యాల్ నాయకత్వం వహిస్తున్న మార్క్సిస్టు లెనినిస్టుపార్టీ వర్గానికి చెందిన రాజకీయ అంశాలపై సామరస్యం కుదిరింది.

శ్రీ సన్యాల్, ప్రభృతులు ప్రస్తుతం కోర్టు విచారణలో వున్నారు.

శ్రీ సన్యాల్, నాగభూషణంపట్నాయక్, బొడిరి శేషేశ్వరరావు, భువనమోహన పట్నాయక్, మరేన్‌బోస్, కొల్లా వెంకయ్య 1972 జూన్‌లో ప్రారంభించిన లేఖలోని అంశాలతో తమ పార్టీ ఏకీభవించిందని శ్రీ నాగిరెడ్డి ఇటీవల ఇక్కడి ప్రకటించారు.

"పర నిర్మూలనలో హత్యాకాండ, మాస్‌లైన్ మన చైర్మన్‌గా నిలిచిందాలి" అన్న అంశాలపై ఇంతవరకు ఈ రెండు వర్గాల మధ్య వివాదాలు ఏర్పడినాయి. ఇప్పుడు ఇవి తొలగిపోయినాయి.

విమాన చార్జీల హెచ్చింపు

ఫిబ్రవరి ఒకటినుంచి అమలు

న్యూఢిల్లీ, జనవరి 17— ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన చార్జీలు 25 శాతం పెంచుతారని అధికార పూర్వకంగా తెలియ వచ్చింది.

వెంటనే చార్జీల హెచ్చింపును ప్రభుత్వం అనుమతించినట్లు కూడ విమానయాన శాఖ ద్వారా తెలుస్తున్నది.

పెట్రోలు ధర పెరుగుదల దృష్ట్యా జనవరి ఒకటినుంచి విమాన చార్జీలు పెంచడానికి అనుమతించాలని ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రభుత్వాన్ని కోరింది.

లోకసభ సభ్యుడు శ్రీ తివారీ మృతి

న్యూఢిల్లీ, జనవరి 17— లోకసభలో సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కమల్ నాథ్ తివారీ నేడిక్కడ సుందరోటుకా మరణించారు.

ఢిల్లీనుంచి లోకసభకు ఎన్నికైన 67 సంవత్సరాల వయస్కులైన శ్రీ తివారీ లోకసభ అంచనాల సంఘం చైర్మన్‌కూడా.

శ్రీ తివారీకి ఇద్దరు కుమారులు వున్నారు.

శ్రీ తివారీ 1907 లో ఢిల్లీలోని పిప్రౌలీ అన్నవారు. లాహోరు న్యాయ కేసులో వివిధ రకాల జైలు శిక్షలు అనుభవించి 1941 లోను, తరువాత 1942 నుంచి 1946 వరకు సత్యాగ్రహిగా కర్రదండలో గడిపారు.

శ్రీ తివారీ మృతిపట్ల కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ సంతాపం వెలిబుచ్చుతూ "దేశం ఒక గొప్ప స్వాతంత్ర్య యోధుని, విప్లవవాదిని" కోల్పోయిందని పేర్కొన్నారు.

కేంద్రోద్యోగులతోపాటు సిటీ అలవెన్సు

కోరుతూ సెక్రటేరియెట్ వద్ద ఉద్యోగుల ప్రతినిధుల ధర్నా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18— కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా సిటీ అలవెన్సు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, అధ్యాయులు, కార్మికులకు చెందిన 22 సంఘాల సంస్థల ప్రతినిధులు నేడు ఇక్కడి సెక్రటేరియెట్ ఎదుట ధర్నా జరిపారు.

ఒక్క రోజు మాత్రం జరుగుతుందని, వివిధ కార్యాలయాలవద్ద భోజన విరామ సమయంలో ప్రదర్శనలు జరుగుతాయని సిటీ ఉద్యోగుల కార్యాచరణ సంఘం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

శ్రీ సి. అన్నారావు

టి. టి. డి. ట్రస్టుబోర్డు చైర్మన్‌గా ఎన్నిక

హైదరాబాద్ జనవరి 17— తిరుమల-తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా శ్రీ సి. అన్నారావు నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థల సమన్వయ చైర్మన్ శ్రీ సి. తంగిరాలశెట్టి శ్రీ అన్నారావు, బోర్డు సభ్యుల గౌరవార్థం ఒక విందు ఏర్పాటుచేశారు.

సుహృద్భావ ధోరణిలో చర్చల పురోగతి

ఎల్. ఐ. సి. పాలకవర్గం, సిబ్బంది సంఘాల మధ్య వివాదం పరిష్కారానికి

న్యూఢిల్లీ, జనవరి 18— జీవితబీమా సంస్థ పాలకవర్గం, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులమధ్య ద్వైపాక్షిక స్థాయి చర్చలు సుహృద్భావ వాతావరణంలో కొనసాగుతున్నాయని ఇరువర్గాల ప్రతినిధుల ద్వారా తెలుస్తున్నది.

గత సోమవారం కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి వల్ల హామీపై ద్వైపక్ష స్థాయి చర్చలు ప్రారంభమై నవుడు ఉపయుక్తమైన వివిధ సమస్యలపై స్థూలంగా చర్చించారు.

ఆరు కోట్ల వ్యయం పరిధిలోనే ఎరియర్స్‌కారం కుదరాలని చెయిర్మన్ శ్రీ కె. ఆర్. పూరి చెప్పినట్టు సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉద్యోగ సంఘాలవారు తమ తమ ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్టు తెలుస్తున్నది.

జీవితబీమా ఉద్యోగుల సంఘం డాక్టరీయ బీమా ఉద్యోగుల సమన్వయ ప్రతినిధులు శ్రీ పూరికి, తమ ప్రతిపాదనలు సమర్పించి ఈ ప్రతిపాదనల అమలువల్ల అదనపు వ్యయం పరిమితికి మించి 65 లక్షల కంటె ఎక్కువ అవ్వదు కాబోదని ఆయనకు నమ్మకం చెప్పడానికి ప్రయత్నించారు.

మామూలు పరిస్థితులు పునరుద్ధరణకు వీలుగా వెంటనే ఆందోళన విరమించాలని రెండు సంఘాలు తమ సభ్యులకు సూచించినవి.

'వెంటనే లాకౌట్ ఎత్తి వేయాలి'

కేంద్ర కార్మిక మంత్రికి ఎల్.ఐ.సి. ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 18- ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నేడిక్కడికి వచ్చిన కేంద్రకార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డిని కలుసుకొని, లాకౌట్‌ను వెంటనే ఎత్తివేయాలని, పనిస్టన్ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు.

పరిష్కారం కనుగొనడంలో తన వీలుకు ఐడిని వినియోగించుకుంటానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

లాకౌట్‌కు విరమణగా ఎల్. ఐ. సి సిబ్బంది నేడు లంచ్ సమయంలో డివిజనల్ కార్యాలయంవద్ద ప్రదర్శన జరిపారు.

ఉద్యోగుల నాయకుల విజ్ఞప్తి

జీవితబీమా సంస్థకు చెందిన ఆరు డివిజన్ కార్యాలయాలలో లాకౌట్ తొలగించి విన్నెండ్ చేసిన ఉద్యోగులను తిరిగి తీసుకోవాలని వచ్చిన చైర్మన్ శ్రీ కె. ఆర్. పూరిని కోరుతూ ఉద్యోగుల నాయకులు హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ శ్రీ కె. వి. వై. శాస్త్రికి ఒక వినతిపత్రం సమర్పించారు.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

శ్రీ వి. విశ్వేశ్వరరావు పెద్దపెట్టున "ఆంధ్రప్రదేశ్ పరిపక్వత వర్ధిల్లాలి" అంటూ చేసిన నినాదంతో తొలుచేసిన సమాధాన విస్ఫోటం లేదు.

ఆ తరువాత వాకౌట్ చేసిన వ్యక్తి ప్రత్యేక రాష్ట్రవాది పరంగల్లు జిల్లాకు చెందిన శ్రీ టి. పురుషోత్తమరావు, ఆయన ఉపదేశంలో చెప్పిన విషయం సభలో సరిగా విన్పించలేదు.

ప్రసంగం ముగించిన తరువాత గవర్నరు అసెంబ్లీ హాలునుండి నిష్క్రమించారు.

సూయెజ్‌రంగంలో సేనల ఉపసంహరణ

(1వ పేజీ తరువాయి)

రికా ఖిదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ పశ్చిమ ఆసియా సమస్యపై దౌత్యాన్ని నెరపి ఈజిప్టు, ఇజ్రాయెల్ దేశాలమధ్య ఒప్పందానికి పాటించి కొత్తగా మిడ్డియాన్ని పొందడంతో 1967 అరబ్-ఇజ్రాయెల్ యుద్ధంలో స్వాధీనపరచుకొన్న భూభాగం నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణకు మొట్ట మొదటగా వీలుకలిగి, సమగ్రమైన శాంతి ఒప్పందానికు బదులుచుకొనేవిధంగా సంప్రతింపులు తిరిగి ప్రారంభించడానికి అవకాశాలు ఎర్పడినట్లు ఎరిగినవారు అభిప్రాయపడుతున్నారు

ఈ ఒప్పందంలోని కొన్ని ముఖ్యాంశాలు మాత్రమే ఇప్పటికి వెల్లడైనాయి. దాని ప్రకారం ఇజ్రాయెల్ తన సేనలను సూయెజ్ కాల్వ తూర్పు దిశన 20 నుంచి 48 కిలోమీటర్ల వరకు కొత్తరేఖకు ఉపసంహరించుకోవలసి వుంటుంది

దీనివల్ల ఎడారిలోని ఇజ్రాయెల్, ఈజిప్టు సేనల మధ్య శాంతిమండలాన్ని ఏర్పాటు చేయడానికి బర్యాణ్యసమితి చేసినకు వీలుకుదిరినట్లవుతుంది.

ఇజ్రాయెల్ ఉపసంహరించే ఇగారో అలాన్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ముఖ్యాంశాలు ఇవి:

(1) అక్టోబరు యుద్ధంలో సూయెజ్ కాల్వ పశ్చిమ భాగాన తాను ఆక్రమించుకొన్న భూభాగంనుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకోవాలి. సూయెజ్ కాల్వ తూర్పు భాగాన ఒక లోతు నుంచి మాత్రం అది వైదొలగాలి

(2) ఇజ్రాయెల్, ఈజిప్టు సేనల మధ్య ఏర్పడగల బఫ్ఫర్ జోన్ మండలంపై అరబ్బులకు అధికారం కలిగి వుండాలి

(3) మొదటిదశ సేనల ఉపసంహరణ జరిగి, సమగ్రమైన శాంతి సంప్రతింపులు కొనసాగినప్పుడు సినాయ్ రంగంలోని మరికొన్ని ప్రాంతాలను ఇజ్రాయెల్ ఖాళీచేయడానికి వాగ్దానం చేసింది.

(4) సేనల ఉపసంహరణ అనుసరించి సూయెజ్ రంగంలో తర్వాతి జరగాల్సిన శాంతి చర్చలలోపలనుండి తిరిగి ప్రారంభించాలి.

హోరీ యుద్ధ విరమణ

దాదాపు కాలమానం ప్రకారం నేటి ఉదయం 11-30 గంటలనుంచి పూర్తి యుద్ధ విరమణ అమలు జరపాలని తీర్మానం. ఇజ్రాయెల్ పిర్యాదులు చేసింది.

తీరప్రాంత దిశలు నేటి ఉదయం మంచి పూర్తిగా కాల్పుల విరమణ పాటించినట్టు ఈజిప్టు సైనికదళాల ప్రధానాధికారి జనరల్ ఏహెచ్‌ఎమ్ అల్లాల్ మరి సమిత అధ్యక్షునకు దిశాల అధికారికి తెలియజేశారు. గురువారం రాత్రి ఇజ్రాయెల్ ఈజిప్టు సేనల మధ్య కాల్పుల విరమణ పాటించిన సమయం ఇదే అని ఆయన తెలిపారు.

మంత్రిత్వ శాఖలకు సంప్రతింపుల సంఘాలు

అన్నిపార్టీల సభ్యులతో ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18— కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో చేరదలచిన ఇండిపెండెంటు సభ్యులను చేర్చుకొనే విషయంలో నిర్ణయం గైకొనే అధికారాన్ని నాయకుడు శ్రీ జలగం వెంగళరావుకు అప్పగిస్తూ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ రాష్ట్ర సాయంత్రం తీర్మానించింది.

సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పత్రికల వారితో మాట్లాడుతూ మొత్తం 32 మంది ఇండిపెండెంటు కాంగ్రెసువారు సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారని తెలియజేశారు. వారిలో 26 మంది 18 నెలల క్రితమే దరఖాస్తు పెట్టుకున్నారని ఆయన వివరించారు. అసెంబ్లీలో ప్రస్తుతం కాంగ్రెసు పార్టీ బలం 214 1972 డిసెంబరులో ప్రదర్శితమైన రాజీనామాకి పాల్పడినారనే ఆరోపణపై పార్టీనుంచి సస్పెండ్ చేయబడిన సభ్యులు కూడా ఈరోజు సమావేశానికి హాజరైనారు.

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత లెజిస్లేచర్ పార్టీ తొలి సమావేశం ఇది

ఎడమవుతు, ఇతర విశ్వాసపు వస్తువుల కొరత గురించి, ధరలు అదుపు చేయవలసిన అవసరత గురించి పలువురు సభ్యులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.

తమ జీతాలైమలు పాలంచేసేవి. వాటిని పెంచకపోతే తాము తమ బాధ్యతలు నిర్వర్తించడం కష్టమని మరి కొందరు వాదించారు. హరిజనులకు ఇళ్ళస్థలాలు కేటాయించే కార్యక్రమాన్ని ఉధృతంగా కొనసాగించవలసిన అగత్యాన్ని గురించి కొందరు పక్కాణించగా, పాఠశాలలో తమ బంధువులు చెల్లింపు విషయంలో ప్రభుత్వం కల్పించిన రాయితీల పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు.

వర్షం అనుకూలించకపోవడం వల్ల తక్షణం తొలగించవలసినవారు, పట్టణ అసెంబ్లీ నియోజకవర్గాలలో పెంచవలసి రూపొందించకపోతే సామాన్య ప్రజానీకం ఎక్కువ ఇబ్బందులకు గురికావలసివస్తుందని చాలామంది సభ్యులు వాదించారు.

తర్వాత ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. పరిపాలనలో అవసరతవలన తమగూని. తక్షణమే నిర్ణయాలు గైకొనే ఉట్టు పరిపాలనకు ప్రతి మంత్రిత్వ శాఖకు 15 మంది సభ్యులతో ఏర్పాటుచేయనున్న వలహా సంఘాలలో ప్రతిపక్షసభ్యులు కూడా పుండగలరని ముఖ్యమంత్రి చెప్పినట్టు తెలియవచ్చింది.

ఎడమవుతు కొరత, ధరల అదుపు విషయంలో ప్రభుత్వం కూడ చేపట్టవున్న చర్యల గురించి తీవ్రంగా ఎరిలేన అదుపు తున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తెలియవచ్చింది.

లెజిస్లేచర్లకు ఇతోధిక కార్యాలు కల్పించి, వారి వేతనాలు పెంచే విషయం కూడా మంత్రి వర్గం పాజిటివ్‌తో పరిశీలింపగలదని శ్రీ వెంగళరావు హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

హుజూర్‌నగర్‌లో సహకార చక్కెర ఫ్యాక్టరీకి కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూర్‌నగరు, జనవరి 18— నల్లగొండ జిల్లా నాగార్జునసాగరు ఎడమకాల్వ ఆయకట్టు ప్రాంతమైన హుజూర్‌నగర్‌లో అయిదవ పంచవర్ష ప్రణాళికలో సహకార రంగంలో పంచదార ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం దిగ్బంధించిన దృష్ట్యా త్వరిత గతిన దానిని ప్రారంభం కావడానికి తగు చర్యలను తీసికోవడానికి వీలుగా మొన్న కోదాడ మార్కెట్టు కమిటీ హాలులో స్థానిక ప్రముఖుల సమావేశం జరిపి ప్రమోటర్స్ కమిటీని ఏర్పరచారు.

చీఫ్ ప్రమోటర్‌గా శ్రీ వీరబల్లి లక్ష్మీ నారాయణరావు ఎన్నికయారు.

30 వేల రూపాయలతో సహకార సంస్థగా నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుమతితో సహకారంలో రైతాంగం మంచి వాటా ధనం సమకూర్చడానికి నిర్ణయించారు.

ప్రమోటర్స్ కమిటీలో మిగిలిన సభ్యులు: సర్వశ్రీ అక్కిరాజు రామదేవరావు, జితేంద్రరెడ్డి, లక్ష్మీనారాయణరావు, కె. వి. రెడ్డి, మురళీధరరావు, తంగిరాల వెంకటేశ్వరరావు, కంతర్ల వెంకటేశ్వరరావు, జాలిశెట్టి తుర్రయ్య, దొడ్డా నరసయ్య, కోడి తెన్నెయ్య, తొండపు భాస్కరరావు, ఎం. నాగేశ్వరరావు, సూరారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఇక్కడపల్లి నారాయణ

అయితే, పబ్లిక్ రంగంలో నుగుడు ఫ్యాక్టరీ స్థాపనకు ఒకటి నుగుడ్యాక్టరీ వారు కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు పెట్టినట్టు తెలుస్తున్నది

సిటి కొరత

హుజూర్‌నగరు, జనవరి 18—నాగార్జున సాగరు ఎడమకాల్వ కింద దాదాపు రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు కాల్వలలో నీరు పరిగా లేక తిప్పుల తడుపుతూ హుజూర్‌నగరు తాలూకా ప్రాంతంలో ఆందోళన చెందుతున్నది

కాల్వలకు పుష్కలంగా నీటిని వదలవలెనని మొన్న ఆయకట్టు రైతుసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆయకట్టు రైతు సంఘం కార్యవర్గం సమావేశం శ్రీ వీరబల్లి లక్ష్మీనారాయణరావు అధ్యక్షతన జరిగినది.

కలకత్తాలో 20 లక్షలు విలువచేసే వస్తువుల స్వాధీనం

కలకత్తా, జనవరి 17— కడిచిన నవంబరులో కలకత్తా కస్టమ్స్ అధికారులు దాదాపు 20 లక్షల రూపాయలు విలువచేసే అక్రమ రవాణా వస్తువులను స్వాధీనం చేసుకున్నారు

వీటిలో బంగారం, విలువగల వజ్రాలు గడియారాలు, సిగరెట్లు, సింథటిక్ వస్త్రాలు గంజాయి మొదలైనవి వున్నాయి.

24 వ తేదీనుంచి ప్రెసిడెంట్ టిటో ఇండియా పర్యటన

బెల్‌గ్రేడ్, జనవరి 17— ప్రెసిడెంటు టిటో జరిగిన 24 నుంచి 29 వరకు ఇండియాలో పర్యటించనున్నట్టు విదేశాంగ మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది.

ఇండియా పర్యటన అనంతరం అయన బంగ్లాదేశ్, నేపాలకు పర్యటించనున్నట్టు విన్న విశ్వసనీయవర్గాలవారు చెప్పారు.

గిడుగు చరిత్రాలోచన రచనకు సాహిత్య అకాడమీ బహుమతి

హైదరాబాదు, జనవరి 18— కుమారి గుడిసు విశాలాక్షి వ్రాసిన "ఇంగ్లీషులో రాబిన్ డన్ క్రూసో" కథను ఉత్తమ బాలసాహిత్య రచనగా 1001 రూపాయల బహుమతి లభించినట్టు అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు నేడు ప్రకటించారు.

అమృతసర్, జనవరి 17— పాకిస్థాన సరిహద్దువద్ద దండియా నెమ్ 331 మంది పాకిస్థానీయులు 445 మంది పాక్ కొరకు అక్రమంగా చేరింది దీనిలో ఇద్దరుపురు లెఫ్టినెంట్ కల్నల్స్ అయివుండవచ్చునని ఏడు రెజిమెంటు వున్నారు.

గవర్నరు ప్రసంగంపై ప్రతిపక్షాల తీవ్రవిమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18 — ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ జయరామదాసుగారు నేడు ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగం విమర్శకు గురయింది. అధ్యక్షస్థానంలో వుండిన ప్రతిపక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

అంతే కాంగ్రెసు లెజిస్లేచర్లలో కెంపు అభిప్రాయాలున్నాయి. యువ శాసనసభ్యుడు శ్రీ ఎస్ జైపాల్‌రెడ్డి, గవర్నరు ప్రసంగం ఉత్తేజకరంగా లేదని, ధరల పెరుగుదల వంటి క్లిష్టసమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి ప్రసంగంలో ప్రస్తావించలేదన్న అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.

ప్రస్తుత పరిస్థితులలో గవర్నరు ప్రసంగం వాస్తవికం గానేవుందని కాదనడంలేని సభ్యుడు శ్రీ కోటగిరి విద్యాధర్ అన్నారు.

ధరల పెరుగుదల, నిరుద్యోగం, అహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే విషయాలను ప్రసంగంలో ప్రస్తావించడం కారణంగా పెక్కు లోపాలు వున్నాయని అసెంబ్లీలో పి. పి. ఐ నాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ వ్యాఖ్యానించారు.

రాష్ట్రాన్ని సమగ్ర స్థాయిలో అభివృద్ధి పరచే విషయం ఆలోచనలోవున్న ఐదవ ప్రణాళిక పరిమాణం గురించి మరిందరపోవడాన్ని కాదన మండలిలో సి. పి. ఐ. నాయకుడు శ్రీ పై. మి. రామకృష్ణారావు విమర్శించారు. విద్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టేందుకు, తగిన సంపత్తి ఎత్తులను లేకపోవడం ఎరుకూడా ఆయన విచారం వ్యక్తపరిచారు.

గవర్నరు ప్రసంగం "అంధాలపద్దు" అని జనసంఘ నాయకుడు శ్రీ జాపూడి విమర్శించారు. ఆంధ్ర ప్రాంతంలోని 12 జిల్లాల అభివృద్ధికి ఎట్టి హామీ లేదన్నారు.

ప్రోగ్రెసివ్ డెమోక్రాట్స్ పక్షం నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు, ఎమ్మార్పీ పథకం పెద్ద మోసమని, దానికి ప్రజల పద్దతుకు వున్నదనడం అరికడుతూ కి ఆయ అన్నారు.

ధరల పెరుగుదలవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గవర్నరు మరచిపోయారని ఆయన విమర్శించారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న పెక్కు సమస్యల పరిష్కారానికి అవలంబించవలసిన నిర్మాణాత్మకమైన వైఖరి గురించి ప్రసంగంలో ఏమీలేదని. అది నిస్సారమైనదని రిపబ్లికన్ పార్టీ నాయకురాలు శ్రీమతి తుళ్ళూరి బ్రహ్మయ్య వ్యాఖ్యానించారు

ఉపాధ్యాయులు, విద్యా సంబంధమైన అంశాలను ప్రసంగంలో ప్రస్తావించకపోవడాన్ని ఉపాధ్యాయ ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు

50 వేల మంది విరుద్యోగులకు ఉపాధి కల్పించే పథకం వున్నట్టు ప్రసంగంలో పేర్కొన్నప్పటికీ, వివిధ శాఖలలో భర్తీకు పూరించడంపై నిషేధం వున్నదని శ్రీసింగరాజు రామకృష్ణయ్య అన్నారు. దీనిలో వైరుధ్యమున్నదన్నారు.

ప్రసంగంలో విద్య గురించి ప్రస్తావన తేకపోవడంపట్ల శ్రీయుతులు ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, కె. కోటేశ్వరరావు, పి. భుజంగరావు, డి. ఎస్. సుబ్రహ్మణ్యం రంగిలి వ్యక్తపరిచారు.

ఆర్థిక వ్యవస్థలో వైచిత్ర, ధరల పెరుగుదల సమస్యల పరిష్కారానికి గవర్నరు ఎట్టి హామీ ఇవ్వలేదని శ్రీ పి. పి. రామచారి, శ్రీ పి. రామకృష్ణం విమర్శించారు.

గవర్నరు ప్రసంగం, అవకాశవాదులైన పరాశీయ అధికార దాహం గలవారిని సమర్థించేదిగా వున్నదని శ్రీ పి. వి. క

పర్గీకృత ప్రకటనలు

ప్రకటన

వి. వి. సి. డివాజిట్ స్కీము వారి జనవరి నెల పరిశాలు : 2313 2342 2167 0837 2330. ఇట్లు, విజయవాడ బాట్లింగ్ కంపెనీ.

రూపలేను

అవ్వర్ ప్రైమరీ స్కూలులో పనిచేయు ఉపు ఒక తెలుగు పండితుడు కావలెను. తక్షిప్పాంటెంట్: స్వామి జ్ఞానానంద అవ్వర్ ప్రైమరి స్కూలు, బర్లా అగ్రహారం, ఏలూరు-2.

డీలర్లు కావలెను

వి క్వాంట్ బ్రాన్డ్లకు. టోషిబా, సన్యో, పాయ్యా లకు డీలర్లు కావలయును. హోల్ సేల్ రేట్ రు. 110/-. డీలర్లు ఏజెన్సీల కొరకు : శ్రీ లాలజీ ఏజెన్సీస్, శంకర్ జజార్, హైదరాబాద్—500012 ను సంప్రదించండి.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా మదిలీపట్నం డివిజనల్ ఆఫీసు యూనిట్ అయిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీకి శ్రీ విమ్మగడ్డ రాధాకృష్ణమూర్తి దోనేపూడి. వారి జీవితముపై జారీచేయబడిన నెం. 76083086 గల పాలసీ పోయినదని తెలిసి వచ్చినది. ఈ పత్రికలో తేదీ నుండి ఒక నెల రోజులలోపు ఎటువంటి అభ్యంతరములు రాకున్నచో "పరెండరువాల్యూ" చెల్లించబడునని తెలియ పర్చబడినది.

మదిలీపట్టణం (సం) యస్. టి. రాజు. 19-1-74 డివిజనల్ మేనేజరు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ మహ్మద్ హుస్సేన్. బెల్లంపల్లి వారి జీవితంపై జారీ చేయబడిన నెం. 31870629 గల పాలసీ పోయినదని తెలియచున్నది. ఈ పత్రికలో తేదీ నుండి ఒక నెల రోజులలోపు ఎటువంటి అభ్యంతరములు రాకున్నచో తిరిగి దూప్లికేట్ పాలసీ ఇవ్వబడునని తెలియచేయబడినది.

హైదరాబాద్. (సం) ఎస్. ఎస్. రావు. 19-1-1974. డివిజనల్ మేనేజరు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ కె. సత్యయ్య, కళ్యాణ్‌పురి జీవితంపై జారీచేయబడిన నెం.S-37061462 గల పాలసీ పోయినదని తెలియచున్నది. ఈ పత్రికలో తేదీ నుండి ఒక నెలరోజులలోపు ఎటువంటి అభ్యంతరములు రాకున్నచో తిరిగి దూప్లికేట్ పాలసీ ఇవ్వబడునని తెలియచేయబడినది.

హైదరాబాద్. (సం) కె. వి. వై. శాస్త్రి 19-1-74 డివిజనల్ మేనేజరు

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ పి. సంజయ్య జీవితంపై జారీచేయబడిన నెం. 37993834 గల పాలసీ పోయినదని తెలియచున్నది. ఒక నెలరోజులలోపు ఎటువంటి అభ్యంతరములు రాకున్నచో "పరెండర్ విలువ" చెల్లించబడునని తెలియచేయబడినది.

(సం) కె. వి. వై. శాస్త్రి. డివిజనల్ మేనేజరు. 18-1-74 హైదరాబాద్.

పెండరు నోటీసు

తిరువూరు పంచాయతీ సమితికి 1973-74 పనులలో క్రింద చూపబడిన షెడ్యూలు పనులు కావలసియుండు పన్నుకట్టిన పెండరుదారులు కొటేషన్లు పంపగలరు. దిగువ పేర్కొనబడిన పనులకు పెండర్లు కోరడమైనది

షెడ్యూలు

1. పనుకు వివరము : హ్యాండ్ కంప్రెషర్ (స్ప్రేయర్లు-14 లీటర్లు కెపాసిటీ కలవి-ఇత్తడి ట్యాంకు సహితము ఇతర పరికరములతో సహా

కావలసిన సంఖ్య: 20 Nos.

2. స్టాండర్డు ఉపా కంపెనీ లిమిటెడ్ అనే రిజిస్టర్డ్ మాయింగ్ మెషీన్ — యాన్సిల్లరీస్ తోకావలసిన సంఖ్య : 12 Nos. పెండరు తీపాజిట్టు రూ. 250/-

సదరు దరఖాస్తులను తిరువూరు పంచాయతీ సమితి కార్యాలయము వద్ద చేర్చి, పన్నుగిలచుటకుగాను. అన్ని రెట్లు వివరములతో సీలువేసిన పెండర్లు తే. 4.2.74 వ తేదీ సా॥ 3-00 గంటకు ఈ కార్యాలయము నిచు అందజేయబడవలయును. (పతి పెండరుదారు. 5-00 గం ఎన్నెస్సుమీ డిపాజిట్‌గా "తిరువూరు పంచాయతీ సమితి సాధారణ నిధులు" పద్దుక్రింద చలానా రూపేణా, పదరు చలానా జతపరచవలయును. పెండర్లు అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

పెండర్లు, అమోదించుట లేక నిరాకరించుటలో తిరువూరు పంచాయతీ సమితి కార్యనిర్వహణాధికారి అధికారులు పూర్తి అధికారమును కలిగియున్నారు.

మిగిలిన వివరములు ఈ కార్యాలయము పనిచేయు రోజులలో పొందవచ్చును.

